# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.



సంచిక : 307 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 18-12 -2024 | వెల : .రూ. 5.00




## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్ర పర్యటన

**,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్**

శీతాకాల విడిది నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం హైదరాబాద్ విచ్చేశారు. సాయంత్రం 5.15 గంటలకు ప్రత్యేక విమానంలో హకీంపేట విమానాశ్రయం చేరుకున్న ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దనసరి అన సూయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, త్రివిధ దళాల అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ద్రౌపదిముర్ము హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా ఈ నెల 21 వరకు ఐదు రోజుల పాటు రాష్ట్రంలో

-మిగతా 2 లో




# రుణాలపై వాడీవేడిగా చర్చ

- అప్పులకుప్పపై సభలో అధికార ప్రతిపక్షాల వాగ్యుద్ధం
- ఏడాదిలో రూ.1.27 లక్షల కోట్ల అప్పేంటి?
- ఇలాగైతే ఐదేండ్లలో 6.37 లక్షల కోట్లకు అప్పు : హరీశ్‌రావు
- మీరు చేసిన అప్పులు, వడ్డీలకే రూ.66 వేల కోట్లు కట్టాం
- ప్రతిపైసాకూ జవాబుదారీతనంగా ఉంటాం..మీ మాదిరిగా లెక్కలు దాచం
- కావాలంటే ప్రత్యేకంగా దీనిపైనే చర్చించేందుకు మేం రెడీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) –హైదరాబాద్**

శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై వాడీవేడిగా చర్చ నడిచింది. అప్పులకు కారణం మీరంటే..మీరే కారణమంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారి తీసింది. 'ఏడాదిలో రూ.1.27 లక్షల కోట్ల అప్పేంటి? ఇలాగైతే ఐదేండ్లలో రాష్ట్ర అప్పు

-మిగతా 2 లో



## పేదల జోలికి వెళ్లం

- జులై 19' కటాఫ్ డేట్
- ఆ తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలు కూల్చేస్తాం
- హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ హెచ్చరిక

**కూకట్‌పల్లి**

ఈ ఏడాది జులై 19 తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో హైడ్రా పేరు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పార్కులు,

-మిగతా 2 లో



## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

- ఓ వైపు బిజినెస్.. మరోవైపు ఆందోళనలు
- అసెంబ్లీలో లగచర్ల ఘటనపై చర్చకు రెండోరోజు విపక్షాల పట్టు
- సభావేదికగా ఇరుపక్షాల 'రాజకీయం'

**,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్**

రాష్ట్ర శాసనసభ సమావేశాలు మంగళవారం రసవత్తరంగా సాగాయి. ఒకవైపు సర్కారు బిజినెస్ నడిపిస్తుండగా, మరోవైపు విపక్షాలు లగచర్లతోపాటు ఆరు గ్యారెంటీలపై చర్చకు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే అసెంబ్లీ మూడు కీలక బిల్లులను ఆమోదించింది.

-మిగతా 2 లో



## కేటీఆర్‌పై విచారణకు రంగం సిద్ధం

గవర్నర్ అనుమతి లేఖను పంపిన సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్**

ఫార్ములా వన్ (ఈ కార్) రేసుకు సంబంధించి మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి చ్చారు. ఈ క్రమంలో సోమ వారం

-మిగతా 2 లో

# జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధం



- బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించిన ప్రతిపక్షం
- మద్దతిచ్చిన టీడీపీ, జనసేన
- తీవ్ర వ్యతిరేకతతో బిల్లును జేపీసీకి పంపిన కేంద్రం
- బిల్లుకు మద్దతుగా మాట్లాడని జేడీయూ

**,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిలీ**

ఫెడరలిజంతో సహా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయి.. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపం, సమాఖ్య వాదంపై దాడి చేస్తుందని పేర్కొన్నాయి. అందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం, ఎలా కేంద్ర పదవీకాలంలోకి మార్చుతారని ప్రశ్నించాయి. అలా మార్చడం సాధ్యం కాదని తెలిపాయి. లోక్‌సభ,

-మిగతా 2 లో




## లోక్‌సభ ముందకు జమిలి బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17**

ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన

-మిగతా 2 లో


## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్

- ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421

**,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిల్లీ,**

దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం..

-మిగతా 2 లో



# రుణాలపై వాడీవేడిగా చర్చ

(మొదటి తరువాయి)

6.37 లక్షల కోట్లకు చేరుకుంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అప్పు కేవలం రూ.4.17 లక్షల కోట్లే' అని హరీశ్‌రావు వివరించగా.. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే రూ.66 వేల కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం 40 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను మాపై రుద్దిపోయింది. వాటిని క్లియర్ చేసుకుంటూ వస్తున్నాం. గత ప్రభుత్వం మాదిరిగా అప్పుల లెక్కలు దాచం. ప్రజల ప్రతిపైసాకూ జవాబుదారీగా ఉంటాం. ఇది లఘు చర్చ కాదు. ప్రశ్నోత్తరాల సమయం. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం. ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు కాబట్టి దీనిపై మరోమారు సుదీర్ఘంగా చర్చించేందుకు మేం సిద్ధం' అని కౌంటర్ ఇచ్చారు. ఇలా ఇద్దరి మధ్యా అరగంటకుపైగా చర్చ నడిచింది.

**అప్పులు రాష్ట్రానికి క్షేమకరం కాదు : హరీశ్‌రావు**

రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం, దాని కిందకు రాని రుణాలపై టి.హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. 2024 నవంబర్ నాటికి ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు గ్యారంటీ ఇచ్చింది రూ. 51,277.71 కోట్లు, డ్రా చేసిన మొత్తం రూ.51,891,44 కోట్లు, 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.52,118 కోట్లు, అదే సమయంలో కార్పొరేషన్లు, ఎస్‌పివిలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు రూ.61,991 కోట్లు, ప్రభుత్వ పూచీ లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలు నవంబర్ 30వరకు తీసుకున్న రుణాలు రూ.10,099.70 కోట్లు అని వివరించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,27,208 కోట్ల అప్పు చేసిందనీ, ఇలాగైతే ఐదేండ్లలో రూ.6,37,047 కోట్లకు చేరుకుంటుందని వివరించారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు క్షేమకరం కాదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో చేసిన అప్పు 4,17,496 కోట్లు మాత్రమే అని చెప్పారు. అంత అప్పు కావడానికి వరుసగా రెండేండ్లు కరోనాతో ఆర్థిక సంక్షోభం నెలకొనడం, 1.7 శాతం అదనంగా తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇవ్వడం వల్లనే చేరిందని చెప్పారు.

**ప్రశ్నోత్తరాల సమయంలో ఉపన్యాసాలేంటి? రూల్స్ బుక్‌ను మార్చేశారు : మంత్రి భట్టి**

మంత్రి భట్టి జోక్యం చేసుకుని మాట్లాడుతూ..'ఇది క్వశ్చన్ అవర్. స్వల్పకాల చర్చ మాదిరిగా హరీశ్‌రావు ఉపన్యాసమేంటి? ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు మాత్రమే ఇస్తారు. చర్చ ఉండదు. కావాలంటే ఇదే అంశంపై సభలో ప్రత్యేకంగా చర్చ పెడుదాం. ప్రతి పైసాకు జవాబుదారీగా ఉంటాం. గతంలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం' అని అన్నారు. హరీశ్‌రావు సత్యదూరపు మాటలు మాట్లాడటం తగదన్నారు. బహుషా నిజాలు మాట్లాడితే వారి తలలు పగిలిపోతాయో ఏమో? అని చురకలు అంటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాసనసభ రూల్స్ బుక్ నిబంధనలను మార్చేశారని విమర్శించారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొద్దు..నినాదాలు చేయొద్దు అని స్పష్టంగా ఉన్నా ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. 'సభాసాక్షిగా గత సీఎం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు..ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా? ఉద్యోగాలు ఇచ్చారా?' అని కడిగిపారేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభా నియమాలు, నిబంధనలు గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు రూ.66 వేలు కట్టామనీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నామని అన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వొద్దా? దానిపై ప్రివిలైజ్ మోషన్ ఏంటి? అప్పులు తీసుకున్న ప్రతి పైసాకూ లెక్క ఉంది. గత ప్రభుత్వం మాదిరిగా మేం దాచిపెట్టలేదు. కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు ఏనాడైనా చూపెట్టారా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎప్పుడైనా తాము చర్చకు సిద్ధం ' అని ప్రకటించారు. తమ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.52 వేల కోట్లే అని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు బకాయి పడితే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 వేల కోట్ల రూపాయలను పెండింగ్ పెట్టిందని విమర్శించారు. తాము వాటిని క్లియర్ చేస్తూ పోతున్నామన్నారు. రైతుల నుంచి ప్రతి గింజా కొంటున్నామనీ, సన్నాలకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే డబ్బులు వేస్తున్నామని చెప్పారు.

# జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధం

(మొదటి తరువాయి)

అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును, లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రవేశపెట్ట డాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఓటింగ్ కోరాయి. ఈ ఓటింగ్‌లో 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పించడానికి మద్దతు ఇచ్చారు. దీనికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 198 మంది సభ్యులు బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో, వివాదాస్పద బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం సభకు హామీ ఇచ్చింది. నిబంధనల మేరకు తీర్మానం తీసుకురానున్నట్టు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. మనీష్ తివారీ, గౌరవ్ గొగొరు (కాంగ్రెస్), అమ్రారామ్ (సీపీఐ(ఎం), ధర్మేంద్ర యాదవ్ (ఎస్పీ), టిఆర్ బాలు (డీఎంకే), కళ్యాణ్ బెనర్జీ (టీఎంసీ), సుప్రియా సూలే (ఎన్‌సీపీ), అనిల్ దేశారు (శివసేన ఠాక్రే), మహ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం), ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ (ఆర్ఎస్‌పీ) వంటి ప్రతిపక్ష ఎంపీలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. టీడీపీ, శివసేన శిండే వర్గం బిల్లుకు మద్దతు పలికాయి. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, పెమ్మసాని చంద్రశేఖర్ (టీడీపీ), శ్రీకాంత్ ఏక్‌నాథ్ శిండే (శివసేన శిండే) మాట్లాడుతూ బిల్లును సమర్థించారు.

**బిల్లుకు మద్దతుగా మాట్లాడని జేడీయూ**

ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రధాన భాగమైన జేడీయూ నుంచి ఎవరూ బిల్లుకు మద్దతుగా మాట్లాడలేదు.'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే భావన రాజ్యాంగంలోని ఫెడరలిజంతో సహా ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. 'బిల్లులోని నిబంధనలు చట్టాన్ని రూపొందించే సభ అధికార పరిధిని ఉల్లంఘిస్తాయి. లోక్‌సభ పదవీకాలం ప్రకారం శాసన సభల పదవీకాలం నిర్ణయించబడదు. చట్టసభలు విడివిడిగా ఉంటాయి. ఈ బిల్లుతో అధిక కేంద్రీకరణ అమలులోకి వస్తుంది. ఒక వ్యక్తి కోరికల నెరవేర్పు కోసమే ఈ బిల్లులను తెస్తున్నారు.
' అని ప్రతిపక్ష ఎంపీలు విమర్శించారు. సమగ్ర అధ్యయనం, విస్తృత చర్చల తర్వాతే బిల్లు తీసుకొచ్చామని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. కమిటీ రాజకీయ పార్టీల అభిప్రాయాలను కూడా కోరిందని, 31 పార్టీలు అనుకూలంగా నిలిచాయని, కేవలం 15 పార్టీలు మాత్రమే వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధం కాదని మేఘ్వాల్ అన్నారు. బిల్లులు క్యాబినెట్ పరిశీలనకు వచ్చినప్పుడు జేపీసీ పరిశీలనకు వదిలేయాలని ప్రధాని ఇప్పటికే చెప్పారని హౌం మంత్రి అమిత్ షా అన్నారు.

## కేటీఆర్‌పై విచారణకు రంగం సిద్ధం



(మొదటి తరువాయి)

నాటి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించిన ప్రకారం గవర్నర్ అనుమతించిన విషయాన్ని పేర్కొంటూ సదరు లేఖను ఏసీబీకి పంపాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను విచారించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి%కా%'గవర్నర్ అనుమతి లేఖ'ను మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఏసీబీకి పంపారు. సోమవారం నిర్వహించిన క్యాబినెట్‌లో ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారంపైన, విద్యుత్తు వ్యవహారాలకు సంబంధించి జస్టిస్ మదన్ లోకూర్ ఇచ్చిన నివేదికపైనా సమగ్రంగా చర్చించారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది.

## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్



(మొదటి తరువాయి)

ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4 ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటి తరువాయి)

బస చేయనున్నారు. బుధవారం ఆమె పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం, అధికారులు, పౌరులతో రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హౌం కార్యక్రమం నిర్వహిస్తారు.

## పేదల జోలికి వెళ్ళం

(మొదటి తరువాయి)

నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇండ్లు కట్టిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన హైడ్రా నుంచి తాజాగా కీలక ప్రకటన వచ్చింది. మంగళవారం మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి మండలం ఖైతలాపూర్ పరిధిలోని కాముని చెరువుతో పాటు మైసమ్మ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చెరువులో నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హెచ్చరిం చారు. హైడ్రా 2024 జులైలో ఆవిర్భవించిందని, అప్పటికే నివాసం ఉంటే ఆ నివాసాల జోలికి హైడ్రా వెళ్లదని చెప్పారు. అయితే ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదని స్పష్టం చేశారు. అలాగే సంబంధిత ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదన్నారు. హైడ్రా ఆవిర్భవించిన తర్వాత జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని, దాంతోపాటే ఎలాంటి పర్మిషన్స్ లేకుండా కడుతున్న వాటిని సైతం కూల్చేస్తామని తెలిపారు. నూతనంగా తీసుకున్న అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా పని చేస్తోందన్నారు. పేదల జోలికి హైడ్రా వెళ్లదని, వాళ్ల ఇండ్లను కూల్చేస్తామనే ప్రచారాలను నమ్మొద్దని రంగనాథ్ స్పష్టం చేశారు. కాగా, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కాముని చెరువుని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు పరిశీలించారు.

## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

(మొదటి తరువాయి)

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుతోపాటు తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లుకు సైతం అసెంబ్లీ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది. దాదాపు 50 నిమిషాలు సభ జరగగా, బీఆర్ఎస్ సభ్యులు నిలబడే ఉన్నారు. ఇరుపక్షాలు పోటాపోటీ పేపర్ క్లిప్పింగులను ప్రదర్శిం చాయి. బీఆర్ఎస్ లగచర్ల ఘటనని, కాంగ్రెస్ ఖమ్మం రైతుల బేడీలకు సంబంధించి పేపర్ క్లిప్పింగులను సభలో చూపించాయి.ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్ వచ్చిరాగానే బీఆర్ఎస్ సభ్యులు 'హెలో స్పీకర్ సర్.. ఎలా ఉన్నారు..తిన్నారా ' అంటూ వ్యాఖ్యానాలు చేశారు. దీనికి స్పీకర్ నవ్వుతూ 'ప్రభుత్వ బిల్లులకు సహకరించాలి. మీకు మైక్ ఇస్తాను. సీట్లల్లో కూర్చోండి.. నిలబడటం సరికాదు' అని పదే పదే చెప్పారు. ఉదయమే నల్లచొక్కాలతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ రాగానే నిరసనను తిరిగి కొనసాగించారు. నినాదాలు చేశారు. వారికితోడు బీజేపీ సభ్యులు సైతం ఆరు గ్యారెంటీలకు చట్టరూపం ఎప్పుడు కల్పిస్తారంటూ ప్రశ్నిం చారు. లగచర్ల ఘటన, ఆరు గ్యారెంటీలపై ప్రతిపక్షాలు పట్టుబడుతూ స్టాండింగ్ పొజిషన్ తీసుకున్నాయి. కొద్దిసేపటి తర్వాత బీజేపీ సభ్యులు బైటాయించారు. మళ్లీ స్పీకర్ స్పందిస్తూ సభా కార్యకలాపాలను కొనసాగించేందుకు సహకరించాలనీ, బిల్లులపై చర్చలో పాల్గొనాలని సూచిం చారు. అయినా పట్టు వీడకుండా స్పీకర్ పోడియం వద్దకు వచ్చేందుకు ఇరుపక్షాలు ప్రయత్నించాయి. దీంతో స్పీకర్ మార్షల్స్‌ను సభలోకి పిలిచి బీఆర్ఎస్, బీజేపీ పక్షాలను నిలువరించారు. ముందుకు రాకుండా అడ్డుకున్నారు.

## లోక్‌సభ ముందకు జమిలి బిల్లు

(మొదటి తరువాయి)

129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మేడిగడ్డ తాండలో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వే

-సర్వేలో పాల్గొన్న ఎంపీడీఓ కుసుమ మాధురి




**ఆమనగల్లు,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని అమనగల్లు ఎంపీడీఓ కుసుమ.మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఆమె ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తు ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ లో దొంగల కలకలం

-షాద్ నగర్ బైపాస్ రోడ్డు లక్కీ వైన్స్ లో దొంగతనం చేసిన దుండగులు
-సీసీ కెమెరాలు తో సహా మాయం చేసిన వైనం




**షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేశంపేట్ ముఖ్య కుడులైన బైపాస్ దగ్గర్ గల లక్కీ వైన్స్ లో అర్థరాత్రి దొంగలు పడ్డారు. వైన్స్ యజమాని కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 12 గంటలు సమయంలో వైన్ షాప్ వెనుక నుండి డోర్ ని గడ్డపారతో పగలగొట్టి లోపలికి వచ్చారు అని తెలిపారు.పగలగొట్టిన గడ్డపారను అక్కడే వదిలేసి వెళ్లారు. దొంగలు దొంగలించిన మొత్తం 5000 రూపాయలు,మందును దొంగలించారని దాని విలువ 20వేల రూపాయలు ఉంటుంది అన్నారు. సిసి నిఘా నేత్రాలు ఉన్నప్పటికీను సీసీ నిఘా నేత్రాలను మరియు డివిఆర్ లో ఉండే హార్డ్ డిస్క్ తో సహా ఎత్తుకెళ్లారు.

# వీధి నాటకాలు చరిత్రను గుర్తు చేస్తాయి

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**మహబూబ్ నగర్, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం చౌదరిపల్లి గ్రామంలో బలబీమాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, దేవాలయ ప్రాంగణంలో సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "వీధి నాటకాలు పునరుజ్జీవం పొందాలని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటాయని," అన్నారు. "వీధి నాటకాలు చరిత్రను గుర్తు చేస్తాయి," అని పేర్కొన్నారు.సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శనకు కుటుంబ సమేతంగా విచ్చేసి, కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, ఆలయ కమిటీ ఛైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి, సతీష్ రెడ్డి, రంజిత్ రెడ్డి, మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సెమి క్రిస్మస్ వేడుకలు

- బైరపాక శ్రీనివాస్



**ప్రతినిధి డిసెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జేఏసీ కోర్ కమిటీ మెంబర్ బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిగాయి.సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్. సతీష్ డాక్టర్ హనుమంతరావు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు మెర్సి రాణి,స్వాతి,రాణి,ప్రేమ తత్వం గురించి ఇతరులకు సహాయం చేసే విషయం ప్రేమ దయ క్షమించే గుణం కలిగి ఉండాలని పలువురు మాట్లాడారు.

# రెవెన్యూ డివిజన్ గా జడ్చర్ల..

-మండలంగా కొల్లూరు.
-సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి.!



**హైదరాబాద్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా,కొల్లూరు మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ అసెంబ్లీలో కోరిన అనిరుధ్ రెడ్డి.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,,పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,గత ఎమ్మెల్యే జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేస్తామని ప్రతిసారి ఎన్నికల్లో హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత తన హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు.జడ్చర్ల రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుంచో ఆందోళనలు,నిరసనలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఇదివరకు ఉన్న ఎమ్మెల్యే కూడా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేయిస్తామని హామీ ఇచ్చినా మాట నిలుపుకోలేదన్నారు.తెలంగాణా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మోస్ట్ హ్యాపెనింగ్ ప్లేస్ జడ్చర్ల అని పేర్కొన్నారు.రెవెన్యూ డివిజన్ గా చేయడానికి జడ్చర్లకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు.జడ్చర్ల రెవెన్యూ డివిజన్ తో పాటుగా కొల్లూరును కొత్త మండలంగా చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.దీనిపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిస్తూ,గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు,మండలాల్లో ఇప్పటి వరకూ అవసరమైన సిబ్బంది సౌకర్యాలను ఏర్పాటు చేయలేదని తెలిపారు.అయితే శాసనసభ్యులు కోరిన రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు విషయంగా అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని, వాటిని ఏర్పాటు చేయడానికి ఫీజుబిలిటీ ఉన్న పక్షంలో ఎలాంటి భేషజాలకు పోకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు...

# శంకర్ పల్లిలో ఇస్తేమ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**శంకర్ పల్లి, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలో జనవరి 4, 5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి మంగళవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా, "అధికారులు, మత పెద్దలు సమన్వయంతో పని చేస్తూ ఇస్తేమా కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలి," అని అన్నారు. డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని, మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లను, పోల్స్, వైరింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. "ఇస్తేమా కార్యక్రమం విజయవంతం కోసం అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, తెలంగాణ మైనారిటీల రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీ వైస్ చైర్మన్ మరియు ప్రెసిడెంట్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ, ఆర్డీవో చంద్రకళ, డిఎండబ్ల్యుఓ నవీన్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఈఈ ఆర్.డబ్ల్యూఎస్ రాజేశ్వర్, మిషన్ భగీరథ అధికారులు, తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ తండ్రి చీపురి జంగయ్య యాదవ్ మృతి



**తలకొండపల్లి, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలకొండపల్లి మండల పరిధిలోని విల్జాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి చీపురి జంగయ్య యాదవ్ రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, చీపురి జంగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సుమన్ నాయక్, గురవయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఆటో బోల్తా



**వెల్దండ, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు హైదరాబాద్ నుండి బయలుదేరిన అశోక్ లీలాండ్ ఆటో, వ్యవసాయానికి సంబంధించిన మందుల లోడుతో కొల్లాపూర్ బయలుదేరింది. మార్గ మధ్యలో పెద్దాపూర్ స్టేజ్ దగ్గరకి రాగానే అదుపుతప్పి పల్టీ కొట్టింది. ప్రమాదం వివరాలు: ఈ ప్రమాదంలో డ్రైవర్ ఒక్కడే ఉన్నట్టు సమాచారం. ప్రమాదవశాత్తు డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. పోలీసుల చర్యలు: వెల్దండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు వచ్చి అశోక్ లీలాండ్ ఆటోను పక్కకు తీయడం జరిగింది. పూర్తి వివరాలు తెలియ రావలసి ఉంది.

# పెన్షనర్స్ డే సందర్భంగా సన్మానాలు..!

-షాద్ నగర్ ఆర్డీవో తదితరులకు సన్మానాలు




**షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ షాద్ నగర్ యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు డిసెంబర్ 17 పెన్షనర్స్ డే పురస్కరించుకొని శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు రామారావు ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తెలిపారు. కోశాధికారి పాండు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ గౌడ్ మరియు నర్సింలు నాగేష్ మిగతా కార్యవర్గ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సరిత యూనియన్ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూనియన్ నాయకులు రామారావు, జనార్దన్, జగదీశ్వర్, శేఖరయ్య, నరసింహులు, పాండు, నరేష్ మరియు ఫరూక్ నగర్ మండల తాహసిల్దార్ శ్రీ పార్థసారథి ఏటిఓ బాలరాజు ఎస్టిఓ మహేష్, ఆర్డీలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ పెద్దలు పెన్షనర్స్ అందరూ కలిసి నన్ను సన్మానించినందుకుగాను కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. పెన్షనర్స్ సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకొని వచ్చినచో పరిష్కారం కోసం కృషి చేయగలనని తెలియ జేశారు. తహసిల్దార్ పార్థసారథి, ఏటీవో బాలరాజు జిల్లా నాయకులు జగదీష్ మరియు దుగ్గ శేఖర్, ఠాగూర్ విద్యాసంస్థల అధినేత రాజేంద్రప్రసాద్ ను యూనియన్ నాయకులు సన్మానించారు. షాద్ నగర్ యూనిట్ అధ్యక్షులు రామారావు ప్రతి ఉద్యోగికి పెన్షన్ తమ హక్కని, తన యొక్క సేవా కాలానికి గుర్తింపుని జీవన విధానానికి చిన్న పురస్కారమని, దీన్ని ఏ ప్రభుత్వము నిషేధించడానికి వీలు లేకుండా సుప్రీంకోర్టులో కేసు నడిపించి పెన్షనర్స్ అందరికీ పెన్షన్ వచ్చే విధంగా 1982 నుండి వర్తింపజేస్తూ సుప్రీంకోర్టు ద్వారా తీర్పు ఇప్పించటం జరిగిందన్నారు. అందుకు గాను జన్మదిన పురస్కరించుకొని పెన్షనర్స్ డే ను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామారావు, జనార్దన్ పాండు, శంకర్ జి, సత్యనారాయణ గౌడ్, నాగేష్, నర్సింలు షబ్బీర్ అబ్దుల్ గఫార్, స్వరాజ్ బాబు, గోపాలస్వామి, గోపాల్ రావు, నారాయణరెడ్డి, రమాదేవి, శ్రీమతి గిరిజ, శ్రీమతి అంజు, సామ్రాజ్యం, జయశ్రీ, గోపాల్ రెడ్డి, ముస్తఫా, మాణిక్యం, విష్ణు గౌడ్, చంద్రమౌళి, రవీంద్రనాథ్ జి, తదితరులు పాల్గొన్నారు..

నీలగిరి ఎక్స్‌ప్రెస్
బుధవారం 18 ,డిసెంబర్ 2024

# వెల్దండలో బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం




వెల్దండ, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల కేంద్రంలోని కోట్ర గ్రామంలో 127, 128, 129 బూత్ కమిటీ అధ్యక్షులను నియమించి, నియామక పత్రం అందజేశారు. కల్వకుర్తి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి అధ్యక్షతన, గ్రామస్తుల సమక్షంలో జంగయ్యను బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన జంగయ్యను శాలువతో ఘనంగా సత్కరించారు. యెన్నం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని, బిజెపి కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేస్తే రానున్న పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, శక్తి కేంద్రం ఇంచార్జి బాలస్వామి, యాదయ్య, వెంకట్, నారాయణ, రాజు చారి, లాలూ ప్రసాద్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీశైలం, బాబు, భోగరాజు, యాదయ్య, మేకల శివ, దేశమాని కృష్ణయ్య, వసంతపు కృష్ణ, పొనుకోటి ఆంజనేయులు, రావు తదితరులు పాల్గొన్నారు.

# 2024 డిఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలి.

**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ డిమాండ్.**



రంగారెడ్డి,డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

నూతన ప్రభుత్వము వచ్చిన వెంబడే ఓ చారిత్రాత్మకంగా నిర్ణయము తీసుకొని డీఎస్సీని ప్రకటించి పరీక్ష నిర్వహించి వెంటనే ఫలితాలు విడుదల చేసి, తదనంతరం 10 అక్టోబర్ 2024న నియామక పత్రాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేయడం జరిగింది. ఆ తదనంతరం ఉపాధ్యాయులు పాఠశాలలో చేరి తమ విధులను నిర్వహిస్తూ ఉన్నారు. ఇప్పటికీ రెండు నెలల కాలం దాటి మూడు నెలలక కావస్తుంది. ఆ ఉపాధ్యాయులకు వేతనాలు అందలేదు. కొత్త జీతాలు అందుకున్న ఆనందం ఇంకా వారిలో కలుగలేదు. అలాగే వారు ఆర్థికంగా బాగా ఇబ్బంది పడతా ఉన్నారు. కావున వెంటనే ఆయా ఉపాధ్యాయులకు వేతనాలు విడుదల చేసి వారి ఆర్థిక సమస్య పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ పక్షాన డిటిఓ రంగారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప జిల్లా కార్యదర్శులు కే. కిషన్ చౌహాన్, కె.శంకర్ నాయక్ ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డుపల్లి రాములయ్య, సోషల్ జిల్లా కమిటీ సభ్యులు, జహీర్ అజాద్, జె.కృష్ణ మరియు పబ్బతి ఆంజనేయులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కేసులో ఊహించని ట్విస్ట్




హైదరాబాద్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అరెస్టైన పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ బెయిల్ మీద విడుదలై బయటకు వచ్చారు. ఆయన్ను టాలీవుడ్ ప్రముఖులంతా వచ్చి పరామర్శించారు. రానా నుంచి విజయ్ దేవరకొండ దాకా, దిల్ రాజు నుంచి నాగవంశీ వరకు స్టార్లంతా బన్నీ ఇంటికి క్యూ కట్టారు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు ఐకాన్ స్టార్. ఈ కేసులో తదుపరి ఏం జరుగుతుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు పోలీసులు.

**నేరుగా అక్కడికే..**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో హైదరాబాద్ పోలీసులు మరో ట్విస్ట్ ఇచ్చారు. హీరో అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు పోలీసులు. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై వాదనల్లోనే బన్నీకి బెయిల్ ఇచ్చింది తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్. దీంతో ఆయన జైలు నుంచి విడుదలై ఇంటికి వెళ్లిపోయారు. అయితే ఆయన బెయిల్ రద్దు కోసం నేరుగా సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు హైదరాబాద్ పోలీసులు. దీంతో అల్లు అర్జున్ నెక్స్ట్ ఎలాంటి స్టెప్ వేస్తారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది..

# కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ధర్నా



వెల్దండ, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదేశాలనుసారం, లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, రైతులను చిత్రహింసలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు.
లగచర్ల రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిరసనగా, శ్రీశైలం హైవేపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. రైతులపై అక్రమంగా బనాయించిన కేసులన్నీ ఎత్తివేయాలని బిఆర్ఎస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, వెల్దండ మండల మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి, పోలే అశోక్, నిరంజన్ మధుసూదన్ రెడ్డి, హనుమంతు, లింగం రాజు, కొండల్, శేఖర్, ప్రభాకర్, నాగయ్య, ఈదులపల్లి శీను, సక్రు, రవికుమార్, చెన్నయ్య, జగన్, దశరథ్, వెంకటయ్య, సంజీవ, శీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

**-బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**-అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ**




షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు షాద్నగర్ ముఖ్య కూడలి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు పెట్టి వారిని హింసించి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్భందించి రైతన్నలా చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానీయమైన అనిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని వారిని విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఈట గణేష్, రవీందర్ యాదవ్,సయ్యద్ హఫీజ్,రాంబల్ నాయక్,ఒగ్గు కిషోర్,ఏజాజ్ (అడ్డు ), సలీం, ఉమాదేవి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఆర్టీసి బస్ స్టాండ్ లో ద్వీచక్ర వాహనాల పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



(నీలగిరి ఎక్స్‌ప్రెస్)షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసి బస్ స్టాండ్ లో శ్రీ శ్రీనివాస బైక్ పార్కింగ్ గత 15 రోజులుగా మూసివేయబడి ఉంది.. దీనితో ద్విచక్ర వాహనాల ఎక్కడ పెట్టాలో తెలియక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. ఎందుకు మూసివేశారు అని అక్కడ పార్కింగ్ నిర్వాహకులను అడిగితే మా సమయం పూర్తి అయిపోయింది? మరలా ఆర్టీసి వాళ్ళు టెండర్లు వేస్తే కొత్తగా వచ్చిన వాళ్ళు తెరుస్తారు అనే సమాధానం చెప్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న వస్తుంది? సమయం పూర్తి కాక ముందే టెండర్లు పెట్టుకోవచ్చు కదా అనే అని ప్రయాణికులు వాపోతున్నారు? సరే అర్జంటుగా పోవాల్సి బస్ స్టాండ్ లో గోడల పక్కన బండ్లు పెట్టీ పోతే అక్కడ ఉన్న ఆర్టీసి సిబ్బంది ఫోటోలు తీసి చలాన్లు వేయిస్తున్నారని ప్రయాణికులు గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటికైనా తక్షణం పార్కింగ్ ను తెరిచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసి పై ఉంది. చూద్దాం ఏం చేస్తారో..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి ఇతర పాలకవర్గంతో వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జితేందర్ రెడ్డిని, ఇతర కార్యవర్గాన్ని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

# చాలా రోజులుగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

**- పట్టించుకోని అధికార యంత్రాంగం**



షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఎలుకట్ట చౌరస్తాలో గత సంవత్సరంగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు మిషన్ భగీరథ అధికారులకు , గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవట్లేదని గ్రామస్తులు ప్రయాణికులు తెలిపారు మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# ఢిల్లీలో బీజేపీ ఎంపీలను కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య



షాద్ నగర్,డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మెదక్ ఎంపీ రఘునందన్ రావుని, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ లను మర్యాద పూర్వకంగా కలిశారు.వారితో పాటు యువమోర్చ నాయకులు వంశీ కృష్ణ,అక్కల రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల బృందం నిరసన..

**ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీల బృందం**






హైదరాబాద్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శాసన మండలి వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.

# గ్లోబల్ ఇన్నం మాక్ మాదిగ డే..





-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- లెదర్ పరిశ్రమల పునరుద్ధరణ కు సానుకూలంగా స్పందన....

హైదరాబాద, డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
లెదర్ పరిశ్రమల పునరుద్ధరణ కు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. హెూటల్ దాస్పల్లి జూబ్లీహిల్స్, హైదరాబాదులో జరిగిన గ్లోబల్ ఇన్నం మాక్ మాదిగ డే కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి డా.ఆరేపల్లి రాజేందర్ తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించిన రెండు మెగా లెదర్ పార్క్ ల వెంటనే ప్రారంభించాలని లిడ్ క్యాప్ ను పునరుద్ధరించి దానికి ప్రత్యేక చైర్మన్ డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించి వాటి తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లెదర్ పార్కులను ప్రారంభించి మాస్టర్ ట్రైనింగ్ చేసిన ఆర్టిజన్స్ కి మరియు మాదిగ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక అభివృద్ధి కోసం వెంటనే పరిశ్రమలు ప్రారంభించి వారి అభ్యున్నతిని పాటుపడాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. మెమోరండం ఇవ్వగానే నవ్వుతూ స్వీకరించి మీ ఆర్థిక అభివృద్ధి కోసమే ప్రణాళికలు వేస్తున్నామని చెప్పారు. లిడ్క్యాప్ పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. మన జాతి వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సబ్ ప్లాన్ నిధులతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగగారి ప్రితమ్ పాల్గొని మన దళిత వర్గాలకు కావలసిన సబ్సిడీ సదుపాయాలు అందిస్తానని చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు మాణిక్ రావు, లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ విప్, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మొలుగు రాజు, ముఖ్య సలహాదారులు డాక్టర్ చీమ శ్రీనివాస్, బి.వెంకటయ్య, మహబూబ్నగర్ హనుమంతు, ఏ.సాయిబాబా, బి.రాంబాబు, ఎం.నర్సయ్య, సెక్రటరీ జాన్ దర్శనం, జాయింట్ సెక్రటరీ గుమ్మడి సతీష్ జంగా సుదర్శన్, యోగ మాస్టర్ మాలాద్రి డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నవారికి నిజం తెలిసేలోపు చచ్చిపోవాలని..

-పాలమూరు జిల్లాలో రాజాపూర్ బీటెక్ విద్యార్థి ఆత్మహత్య..

-బ్యాక్ లాగ్స్ ఉన్న పాస్ అయ్యానంటు కన్నవారితో అబద్ధం.

-విదేశాలకు పంపేందుకు తల్లిదండ్రుల ఏర్పాట్లు..

-నిజం తెలిస్తే ఏం జరుగుతుందోనని బలవన్మరణం..



మహబూబ్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కన్నవారికి ఎప్పటికప్పుడు అబద్ధం చెపుతూ వచ్చాడు కానీ వారికి నిజం తెలిసే సమయం దగ్గర పడుతుండడంతో కంగారు పడిపోయాడు నిజం తెలిసిపోతే తన పరిస్థితి ఏమిటనే భయంతో తీవ్ర ఆందోళన చెందాడు చివరికి డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలం కేంద్రంలో ఈ విషాదం జరిగింది స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం రాజపూర్ లోని మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్న సున్నపు రాధాకృష్ణ కుమారుడు సుభాష్ (22) హైదరాబాదులోని జేఎన్టీయూలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు కుమారుడు బ్రహ్మాండంగా చదువుతున్నాడు అనే భావనలో ఉన్న తల్లిదండ్రులు అతడిని ఎంటెక్ కోసం విదేశాలకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు ఇది తెలిసిన సుభాష్ తనైతే పరీక్షల విషయంలో అబద్ధం చెప్పానని ఒకవేళ తల్లిదండ్రులకు తను ఫెయిల్ అయ్యాను అన్నట్లు బ్యాగ్ బ్యాక్ లాగ్స్ ఉన్నట్లు తెలిస్తే ఏమంటారోనని ఆందోళన చెందుతు వచ్చాడు ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు బయట నుంచి వచ్చిన తల్లిదండ్రులు కుమారుడిని ఉరితాడుకు వేలాడుతున్న స్థితిలో విగత జీవిగా కనిపించడంతో బోరును విలపించారు అయితే ఈ ఘటన గురించి ఎలాంటి సమాచారం లేదని రాజాపూర్ ఎస్సై రవి వెల్లడించారు..

## కుప్పగండ్లలో మినరల్ ప్లాంట్ బాగు చేపించిన మాజీ సర్పంచ్



వెల్దండ, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో పది రోజుల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినరల్ ప్లాంట్ చెడిపోయింది. ఇంతవరకు దాన్ని పట్టించుకునే నాధుడే లేక, మంచినీళ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీముక్తాల శేఖర్, మానవత్వ ధృపదంతో తన సొంత నిధులతో ప్రభుత్వ ప్లాంట్‌ను బాగా చేసి, కుప్పగండ్ల ప్రజలను మంచినీళ్ల సమస్య నుండి కాపాడారు. కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఈ చర్యకు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీముక్తాల శేఖర్, వార్డ్ మెంబర్ కొమ్మగోని వెంకటయ్య గౌడ్, గోరేటి దశరథం, గోరేటి లక్ష్మయ్య, జిల్లాల శీను, గోరేటి సైదులు, ఎండి జాంగిర్ చంటి, మహిళలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ బగాయత్ కాలనీ ల అభివృద్ధికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 17( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది ... మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహంగీర్ -గౌరవ అధ్యక్షులు ,స్వామీ -కాలనీ అధ్యక్షులు ,మహేశ్వర్ రెడ్డి -గౌరవ అధ్యక్షులు ,నరసింహ రెడ్డి ,విజేందర్ రెడ్డి , నాగేష్ , రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్ , శోభన్ ,కాశం గౌస్ ,బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,నరేష్ ,బోసాని పవన్ , ప్రశాంత్ గౌడ్ , మహేందర్ , మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,అనంద్ , సాయి , సురేష్ తదితరులు పాల్గోన్నారు

## లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్న నిరసన

- నల్లరంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని అసెంబ్లీకి హాజరు.



ఎల్బీనగర్, 17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. దానిలో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహచర ఎమ్మెల్యేలతో కలిసి నల్లరంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం, ఖాకీ రాజ్యం, దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం,లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గంలో షాద్ నగర్ కు చోటు

షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గంలో షాద్నగర్ కు చోటు లభించింది. తమిళనాడు రాష్ట్రం మధురై లో జరిగిన క్లబ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సమావేశంలో 2025 సంవత్సరం నూతన కార్యవర్గంలో ఏర్పాటు చేశారని నూతన ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) దొంతు పాండు రంగయ్య తెలిపారు. 2025 ఇంటర్నేషనల్ అధ్యక్షులుగా ఇరుకుల రామకృష్ణ తన నూతన కార్యవర్గంలో ప్రకటించినట్లు చెప్పారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన జిహెచ్ఎం దొంతు పాండురంగయ్య ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) గా, పట్టణానికి చెందిన సూరిశెట్టి నరసింహ గుప్తా ఇంటర్నేషనల్ డైరెక్టర్ (మల్టిపుల్)గా నియమించారు. అలాగే డిస్టిక్ వి 102 ఏకు 2024 కాను ఇంటర్నేషనల్ స్థాయిలో రెండవ బెస్ట్ క్లబ్ అండ్ గవర్నర్గా అవార్డు లభించినట్లు చెప్పారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గంలో షాద్నగర్ పట్టణానికి చెందిన ఇరువురికి చోటు లభించడం పట్ల వాసవి క్లబ్ షాద్నగర్, వనిత క్లబ్ షాద్నగర్, ఆర్యవైశ్య సంఘం అనుబంద సంఘాల సభ్యులు వారిని అభినందించారు..

## కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు బీఆర్ఎస్ పార్టీ నిరసన



ఆమనగల్లు, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైల్లో నిర్బంధించిన కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతన్నలపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, వస్పుల సాయిలు, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు, ఎనమల్ల రమేష్, గణేష్, శంకర్, పరమేష్, పంతునాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కోర్టర్స్ లో నూతన సీసీ రోడ్డు ప్రారంభం

-కౌన్సెలర్ పిల్లి శారదా శేఖర్ కు అభినందించిన మున్సిపల్ చైర్మన్ నరేందర్



షాద్ నగర్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ లోని 11 వ వార్డు మైనారిటీ షాదీ ఖానా పక్కన గల జీపీ కోర్టర్స్ లో మున్సిపల్ నిధులు మూడు లక్షలు మరియు ఐదు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి అయింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ కౌన్సెలర్ పిల్లి శారదా శేఖర్ ను పనులు త్వరగా చేయించినదుకు అభినందనలు తెలిపారు.ఇందులో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వార్డు కౌన్సెలర్ పిల్లి శారదా శేఖర్,శ్రీశైలం, చిపిరి రవి యాదవ్, పార్థపురం బిక్షపతి, అంతారం రామచంద్రి, మజర్, అలీ, నారగూడెం మహేష్, సాదిక్, రాములు, నర్సిములు, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

యాచారం మండలం పరిధిలోని నక్కర్త – మేడిపల్లిలో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక యాచారం మండల అధ్యక్షులు మంద మహేందర్ గుడ్ హెల్త్ మెడికల్ స్టోర్ హామర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందుల ఉచితంగా అందజేశారు . మహేందర్ మాట్లాడుతూ...ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు బోడ కృష్ణ చిగురింత శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపిటిసి మొరుగు శివ లీల రమేష్ , సిపిఎం నాయకులు లాజర్ , మాజీ వార్డు సభ్యులు గడ్డం కుమార్ , మల్లేష్ , మాజీ ఉప సర్పంచ్ సతమ్మ కృష్ణ , బిజెపి నాయకులు శివ మోడీ , వెంకట్ రెడ్డి ,బేత జంగయ్య , MD . గౌస్ , AVG ఫౌండేషన్ అధ్యక్షులు గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కూన శ్రీశైలం గౌడ్ ఎన్నిక



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 17 (నీలగిరి ఎక్స్ప్రెస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,శివంపేట్ మండల్ నవాబ్పేట్ విలేజ్ లోని ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని యూనియన్ ఉద్యోగులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం,ఎంప్లాయిస్ తో కలిసి సమావేశం అయ్యారు. యూనియన్ సభ్యులను కూన శ్రీశైలం గౌడ్ కంపెనీలో పనిచేసే ఎంప్లాయిస్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎంప్లాయిస్ సమస్యలు ఏవైనా తాను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి. వెంకటేశ్వర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మైసయ్య, దయాకర్, ఎస్. వి. సుబ్బారావు, బి.లక్ష్మణరావు, వెంకన్న, నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్



రంగారెడ్డి, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా ఆన్లైన్ యాప్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే, జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 7674961606కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే, మున్సిపల్ పరిధిలోని వారు వార్డ్ అధికారిని మరియు గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముందుగా సమగ్ర ఇంటింటి సర్వే మరియు గ్రూప్–II పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.

# కల్వకుర్తిలో 10వ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు





కల్వకుర్తి, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కల్వకుర్తి పట్టణంలో ఈనెల 22న 10వ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి. నెహ్రూ చౌరస్తా నుండి మహబూబ్నగర్ చౌరస్తా వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల ప్రత్యేకత ఏమిటంటే మొత్తం 1200 మంది క్రీడాకారులు రాష్ట్రము నలుమూలల నుండి ఈ పోటీల్లో పాల్గొనబోతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సులపోగుల స్వాములు మాట్లాడుతూ, క్రీడాకారులకు ఉన్నత స్థాయి వసతులు, అవసరమైన అన్ని సదుపాయాలు అందిస్తున్నామని, ఈ పోటీలు క్రీడా చరిత్రలో సువర్ణ అక్షరాలుగా నిలుస్తాయని తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని యువతకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుటకు ఇది గొప్ప అవకాశం. క్రాస్ కంట్రీ పోటీల ప్రాధాన్యత ఏమిటంటే, క్రాస్ కంట్రీ రేసింగ్ ఒకటి ప్రాక్టికల్ ఫిట్‌నెస్ పరీక్షగా పరిగణించబడుతుంది. ఇది మానసిక, శారీరక సామర్థ్యాలను పరిశీలిస్తుంది అని డాక్టర్ సులపోగుల స్వాములు వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 32 మంది అథ్లెటిక్స్ జాతీయ స్థాయికి ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర క్రీడల ముఖ్య సలహాదారులు మరియు ఒలంపిక్ ప్రెసిడెంట్ ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మైనార్టీ చైర్మన్ శివసేనారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, జూపల్లి కృష్ణారావు, తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొననున్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో పేదల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం





– మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్

–చరికోండ గ్రామంలో ఉప్పల, జర్పుల సంయుక్తల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

–312 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేత



కడ్తాల్ డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని చరికోండ గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఉప్పల అఖిల్ నేతృత్వంలో కామినేని ఆస్పత్రి వైద్య బృందంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న 312 మందికి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారు సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ,ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రైతు సమన్వయ కన్వీనర్ జోగు విరయ్య, మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహ గౌడ్, నాయకులు సిద్ధమోని నరేష్ గౌడ్, కోటేశ్ ,నరేష్,ప్రశాంత్, హుస్సేన్,కృష్ణ, గోపాల్, జంగయ్య, శంకరయ్య శ్రీశైలం, వగ్గు మహేష్, శేఖర్,తిరుపతి, ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తితోనే శాంతి మార్గం.

–డిసిసి అధికార ప్రతినిధి

– గూడూరు శ్రీనివాస్ రెడ్డి



కడ్తాల్, డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

కడ్తాల్ మండల కేంద్రంలో శివాలయ దేవాలయంలో మహా పడిపూజ మహోత్సవాన్ని గురుస్వాములు మహేష్ స్వామి, రాజు స్వామి, శ్రీకాంత్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన మహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గుడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తితోనే శాంతి మార్గం ఏర్పడుతుందని అన్నారు. అభిషేక పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే మహోత్సవంలో పాలు పంచుకొని అన్నదాన మహా ప్రసాదాన్ని ప్రసాదించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తప్పక కలిగి ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వామి ఆచరించే నియమాలు భక్తులను నీతినిష్టలకు ప్రేరేపిస్తాయన్ని అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహంకు పాత్రులు అవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారి అయ్యప్ప మాల ధరించి స్వామి సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మరియు నాయకులు లక్ష్మణ్, చేగూరి మహేష్, భగీరథ్, టిల్లు, శేఖర్, కార్తీక్, వేణు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనను నిరసిస్తూ.. అన్నదాతలకు మద్దతు






**–డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ**

**ఉప్పల్ డిసెంబర్ 17 టనీలగిరి ఎక్స్‌ప్రెస్**
రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గార్ల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఉప్పల్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలో పాల్గొన్న లిమల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత నియోజకవర్గం పైన కొడంగల్ లోని లగచర్ల రైతులు తమ భూమిని తామే సాగు చేసుకుంటామంటే, వారిపై అక్రమంగా కేసులు బనాయించి జైలు పాలు చేసి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ జైల్లో బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సేకరించిన 14 వేల ఎకరాల భూమిని తిరిగి ఇస్తామని ముచ్చెర్ల ఫార్మా నగరంలోని రైతులకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్ష హెూదాలో ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. అయితే తన మాటను హాయిగా మరచిపోయి భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు శాంతి సాయి జెన్ శేఖర్, జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఏడాది కాలం ముగిసినా ఆర్థిక సమస్యల పరిష్కారంలో అలసత్వమేల?

**– టీపీటీఎఫ్ .**



**హైదరాబాద్, డిసెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రజా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీపీటీఎఫ్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. జి.ఓ. 317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డి.ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ.వేంకటేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.రమణారావు, ఉపాధ్యక్షులు జి.గీత, బాలాజీ మరియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా టీచర్లు ఎదురుచూసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినందుకు, డిఎస్సి-24 ద్వారా నూతన ఉపాధ్యాయులను భర్తీ చేసినందుకు, పారిశుధ్య సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అయితే వీటితో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వం విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఇంకా కొన్ని ముఖ్యమైన హామీలను ఏడాది పాలన సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ కు దీటుగా తీర్చి దిద్దుతామని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభించి కొన్ని పనులు పూర్తి చేశారు. వాటితో పాటు అవసరమైన చోట తరగతి గదులు, అదనపు గదులు నిర్మించాల్సిందిగా కోరుతున్నామని, అలాగే ప్రజల్లో ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పరంగా నిర్మాణాత్మక కృషి కొనసాగించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే చెల్లించాలి. ఇకమీద పెండింగులో ఉంచకుండా ఎప్పటివప్పుడే చెల్లించాలి. ఉద్యోగ విరమణ చేసిన వారికి అన్ని రకాల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలి. సీపీఎస్ ను ను రద్దు చేసి %ూూూ% ను అమలు చేయాలి పెండింగులో ఉన్న అన్ని డి.ఏ లను ప్రకటించాలి. జి.ఓ.317 ద్వారా స్థానికత కోల్పోయిన అందరినీ బేషరతుగా స్థానిక జిల్లాలకు పంపాలి. మ్యూచువల్ బదిలీ పొందిన వారికి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. ఆరు నెలల్లోగా అమలు వాగ్దానం మేరకు వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలి. ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలి. అన్ని యజమాన్యాల్లో హెల్త్ కార్డులు మంజూరు చేసి, అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించాలి. సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించి, పదోన్నతులు కల్పించాలనీ వారు డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే చేపట్టిన అధికారులు

**–హర్షం వ్యక్తం చేసిన వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**



**వర్ధన్నపేట,17డిసెంబర్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వర్ధన్నపేట మండలంలో అధికారులు ఇంటింటి సర్వే చేపట్టడంతో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ అమల్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వేలు అధికారులు నిర్వహిస్తున్నారని అన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని గ్రామాల్లోకి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తుదారులందరూ అధికారుల వద్ద ఉన్న యాప్ లో వారి వివరాలను నమోదు చేయించుకోవాని కోరారు.రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వర్ధన్నపేట మండల పక్షాన తెలియజేస్తున్నానని అన్నారు.అదేవిదంగా సర్వే అధికారులు ఇంటింటి సర్వేలో పారదర్శకంగా సర్వే నిర్వహించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే అధికారులతో పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా అయ్యప్ప మహా పడిపూజ

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**





**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మంచాల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోగిలి మహేష్ గురుస్వామి 18వ పడి సందర్భంగా వనస్థలిపురం గురుస్వాములచే నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి . అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభి షేకా లు నిర్వహిం చారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మంచాల మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులతో పాటు అయ్యప్ప దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంటల్లో జైలు – బెయిలు!

**–చట్టానికి దగ్గర చుట్టాలు డబ్బున్నోళ్ళు !**
**–ఇవన్నీ పేదోళ్ళకు మినహాయింపు**
**–చట్టమా? నీకు శతకోటి "దండా"లు.**



**హైదరాబాద్,17 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బెయిల్ కు అర్హత ఉండి కూడా, విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్ళలో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారు. చట్టమా? నీకు శతకోటి "దండా"లు. ధనం, పరపతి, హెూదా, కులం, మతం, ప్రాంతం, ఉన్నత స్థానం, అధికారం ఇవన్నీ చట్టానికి దగ్గర చుట్టాలు. ఇవేవీ లేనివాళ్ళు మట్టిలో కొట్టుకుపోవలసిందే. దేశంలోని కోర్టుల్లో 4.5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. అయినా సరే, అల్లు అర్జున్ విషయంలో కోర్టులు వేగవంతంగా/యమ స్పీడుగా పని చేశాయి. ఒక కోర్టు 15 రోజుల రిమాండ్ వేస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. కోర్టే కాదు, పోలీసు వ్యవస్థ కూడా వేగవంతంగా/జెట్ స్పీడులో పని చేసింది. అల్లు అర్జున్ కోసం వందలాది పోలీసులు, వందలాది ప్రభుత్వ సిబ్బంది, రాష్ట్రంలోనే రెండు పెద్ద కోర్టులు ఈరోజు మొత్తం పని చేశాయి. అల్లు అర్జున్ కి ఇచ్చిన ఈ సమయంలో సగం సమయం ఇచ్చినా దేశంలోని కోర్టుల్లో అన్ని కోట్ల కేసులు పెండింగులో ఉండేవి కావు. అందుకే... ఒక మహిళ మరణించింది ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఉన్నారు చట్టమా నీకు శతకోటి వందన

# వంగూరులో తీవ్ర చలిగాలులు



**వంగూరు, డిసెంబరు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలో మంగళవారము తీవ్ర చలిగాలులు వీస్తుండడంతో ఈరోజు 12 గంటల వరకు 19 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. గత ఐదు రోజులుగా రాత్రి వేళ 11 గంటల వరకు బాగా చలి వేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు తోడు జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఆస్తమా రోగులు ఈ తీవ్ర చలిగాలులకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# బిజినెస్

## బంగారం ఆభరణాల వాడకం బాగానే పెరుగుతోంది.. ఇక్రా అంచనా..!

బంగారం అంటే మహిళలకు ఎంతో మక్కువ. ప్రతి ఒక్కరూ పండుగలు, కుటుంబ శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. సాధ్యం కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరిస్తారు. కానీ, కొనేండ్లుగా బంగారం ఆభరణాల వినియోగం క్రమంగా వృద్ధి చెందుతోంది. దీనికి తోడు దేశీయంగా బంగారం దిగుమతిపై సుంకాల తగ్గింపు.. అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయంగా బంగారం ధరల్లో ఒడిదొడుకులు.. వినియోగదారుడి సెంటిమెంట్ బలోపేతం.. పెండ్లిండ్లు పండుగల సీజన్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో బంగారం ఆభరణాల వినియోగం 14-18 శాతం పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బంగారం ఆభరణాల వినియోగం 18 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో బంగారం కడ్డీలు, బంగారం నాణెల కొనుగోళ్లు పెరిగాయి. 2024



జూలైలో బంగారం దిగుమతిపై సుంకం 900 బేసిక్ పాయింట్లు తగ్గించడం, దరిమిలా కొంతకాలం బంగారం ధరల్లో సర్దుబాట్లు నమోదయ్యాయి. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో ద్వితీయ త్రైమాసికంలో బంగారం ఆభరణాల కొనుగోళ్లు బలహీనంగా ఉంటాయి. కానీ, సుంకాల తగ్గింపుతోపాటు నైరుతి రుతుపవనాల్లో వర్షాలు కురవడం, పవిత్ర దినాలు, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో బంగారం ఆభరణాలకు గిరాకీ పెరిగింది. సంఘటిత మార్కెట్లో సానుకూల వాతావరణం నెలకొంది. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల్లో స్టోర్ల ఏర్పాటుకు వివిధ జ్యువెల్లరీ సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలోనూ పవిత్ర దినాలు ఎక్కువగా ఉండటం వల్ల బ్రాండెడ్ బంగారం ఆభరణాలకు గిరాకీ పెరుగుతున్నదని ఇక్రా తెలిపింది. జూలైలో దిగుమతి సుంకాలు తగ్గింపు, నవంబర్ నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత స్వల్పకాలం బంగారం ధరల్లో సర్దుబాటు నెలకొంది. గత ఏడు త్రైమాసికాలుగా బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గ్లోబల్ ఆర్థిక

## అంబుజాలోకి సంఘీ, పెన్నా

**-విలీనం చేయనున్న అదానీ గ్రూప్**
**-ఏకం కానున్న సిమెంట్ తయారీ సంస్థలు**

**న్యూఢిల్లీ,**
స్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

**విలీనం ఇలా..**
ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

## రూపీ -84.91

**-ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ**
**-మరో 11 పైసలు పతనం**

**ముంబై,**
రూపాయి విలువ మరింత క్షీణించింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే మరో 11 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 84.91 స్థాయికి పతనమైంది. పెరిగిన అమెరికా బాండ్ ఈల్డ్స్, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్..



రూపీని కూలదోశాయని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఉదయం ఆరంభంలో రూపీ ట్రేడింగ్ 84.83 వద్ద మొదలైంది.
ఈ క్రమంలోనే ఒకానొక దశలో 84.93 స్థాయికి తగ్గింది. అయితే చివర్లో కాస్త కోలుకొని 84.91 వద్ద స్థిరపడింది. శుక్రవారం కూడా రూపాయి 8 పైసలు కోల్పోయి రికార్డు స్థాయిలో 84.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. కాగా, గతకొద్ది రోజులుగా ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతూనే ఉన్నది. దీంతో దేశీయ దిగుమతులు భారంగా మారుతున్నాయి. పరిస్థితులు మరింత దిగజారకుండా రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# స్పోర్ట్స్

## ఫాలో ఆన్ తప్పింది..

**కేఎల్ రాహుల్, జడేజా హాఫ్ సెంచరీలు..**
**బుమ్రా, ఆకాశ్ దీప్ పోరాటం..**
**టీమిండియాను ఫాలో ఆన్ నుంచి గట్టెక్కించిన ముగ్గురు**
**తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసిన భారత్**
**డ్రా దిశగా బ్రిస్బేన్ మూడవ టెస్ట్**

బ్రిస్బేన్ టెస్టులో వర్షం.. కేఎల్ రాహుల్, జడేజా హాఫ్ సెంచరీలు.. చివరి వికెట్ పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ పోరాటం టీమిండియాను ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కించాయి. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే మరో 33 పరుగులు అవసరమైన వేళ 9వ వికెట్ పడినా.. చివరి వికెట్ కు బుమ్రా, ఆకాశ్ దీప్ అజేయంగా 39 పరుగులు జోడించడంతో టీమ్ ఊపిరి పీల్చుకుంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది. బ్రిస్బేన్ టెస్టులో ఒక దశలో టీమిండియాకు ఫాలో ఆన్ తప్పదనిపించింది. 44 పరుగులకే 4 వికెట్లు, 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన సమయంలో కేఎల్ రాహుల్ (84), రవీంద్ర జడేజా (77) పోరాటం టీమ్ ను ఆదుకుంది. ఆ తర్వాత ఈ గండం నుంచి గట్టెక్కిస్తాడనుకున్న జడేజా కీలకమైన సమయంలో ఔటైనా.. చివరి వికెట్



పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ చేసిన పోరాటం అసామాన్యం అని చెప్పొచ్చు. వర్షం వల్ల తరచూ అంతరాయాలు కలుగుతున్న ఈ టెస్టులో టీమిండియాను కచ్చితంగా ఫాలో ఆన్ ఆడిస్తే గెలవచ్చని ఆస్ట్రేలియా భావించింది. కానీ బుమ్రా, ఆకాశ్ దీప్ జోడీ ఆ అవకాశం ఇవ్వలేదు. ఊహకందని రీతిలో ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ ఇద్దరూ చివరి వికెట్ కు ఇప్పటికే 39 పరుగులు జోడించారు. ఇందులో ఆకాశ్ దీప్ చేసిన పరుగులే 27 కావడం విశేషం. అందులో రెండు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. బుమ్రా కూడా 10 పరుగులతో అజేయంగా ఉన్నాడు. వీళ్లిద్దరూ వికెట్ కాపాడుకోవడంతో ఫాలో ఆన్ గండం గట్టెక్కడానికి కావాల్సిన 246 పరుగుల మార్క్ ను టీమిండియా అందుకుంది. ఆ స్కోరు దాటగానే ఆకాశ్ దీప్ ఓ భారీ సిక్స్ కూడా కొట్టాడు. ఆ సమయంలో వెలుతురు సరిగా లేదంటూ ఆటను నిలిపేశారు. దీంతో నాలుగో రోజు ముగిసే సమయానికి ఇండియన్ టీమ్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది. ఇంకా 193 పరుగులు వెనుకబడి ఉంది.బ్రిస్బేన్ టెస్ట్ ఇక డ్రా అవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ టెస్టు తొలి రోజు ఆట 90 శాతానికిపైగా తుడిచిపెట్టుకుపోయింది. తర్వాతి మూడు రోజులు కూడా వరుణుడు తరుచూ అడ్డుపడుతూనే ఉన్నాడు. దీంతో నాలుగు రోజులు కలిపి కేవలం 191 ఓవర్లు మాత్రమే సాధ్యమయ్యాయి. చివరి రోజు కూడా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు టీమిండియా ఫాలో ఆన్ తప్పించుకోవడంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ ఆడాల్సిందే. చివరి రోజు ఇండియన్ టీమ్ చివరి వికెట్ ను త్వరగా తీసి.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో వేగంగా పరుగులు చేసి రోహిత్ సేనకు కంగారూలు సవాలు విసురుతారా లేక మ్యాచ్ డ్రా కోసమే ఆడతారా అన్నది చూడాలి. చివరి రోజు వర్షం ఆటంకం కలిగించకపోతే మాత్రం ఈ మ్యాచ్ లో ఫలితం కోసం ఆస్ట్రేలియా కచ్చితంగా ప్రయత్నిస్తుందనడంలో సందేహం లేదు.

## ఎల్ రాహుల్ క్యాచ్‌ను నేలపాలు చేసిన స్టీవ్‌స్మిత్



భారత్‌తో బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో స్టీవ్‌స్మిత్ చేసిన చిన్న తప్పిదం ఆస్ట్రేలియా జట్టుకి శాపంగా మారింది. మ్యాచ్‌లో నాలుగో రోజైన మంగళవారం ఆట మొదటి బంతికే ఆస్ట్రేలియా జట్టుకు వికెట్ దక్కే అవకాశం లభించింది. టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్.. సింపుల్‌గా స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌కి క్యాచ్ ఇచ్చాడు. కానీ.. సులువుగా అందుకోవాల్సిన క్యాచ్‌ను తత్తరపాటులో స్టీవ్‌స్మిత్ నేలపాలు చేశాడు. ఆ క్యాచ్ చేజారినప్పుడు కేఎల్ రాహుల్ స్కోరు 33 పరుగులుకాగా.. ఔట్ అయ్యే సమయానికి అతను 139 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 84 పరుగులు చేశాడు. భారత్ జట్టులో కేఎల్ రాహుల్ టాప్ స్కోరర్‌కాగా.. ఒకవేళ మొదటి బంతికే అతను ఔట్ అయ్యి ఉంటే.. మ్యాచ్‌పై టీమిండియా కచ్చితంగా పట్టుకోల్పోయేది. వాస్తవానికి స్టీవ్‌స్మిత్ మంచి ఫీల్డర్. మరీ ముఖ్యంగా టెస్టుల్లో అతను స్లిప్‌లో అద్భుతంగా క్యాచ్‌లు పడుతుంటాడు. కానీ.. ఆట ఆరంభంలోనే కావడంతో కాస్త ఉదాసీనంగా ఉన్నట్లు కనిపించింది. దాంతో మంచి క్యాచింగ్ పొజీషన్‌లో బంతి చేతుల్లోకి వెళ్లినా.. దాన్ని ఒడిసి పట్టుకోలేకపోయాడు. అయితే.. ఎట్టకేలకి కేఎల్ రాహుల్ క్యాచ్‌ని మరోసారి స్లిప్‌లోనే స్టీవ్‌స్మిత్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ బౌలింగ్‌లో బంతిని కట్ చేసేందుకు కేటఎల్ రాహుల్ ప్రయత్నించాడు. షాట్ అతను ఆశించిన విధంగానే కనెక్ట్ అయ్యింది. కానీ స్లిప్‌లో తన పక్క నుంచి గాల్లో వెళ్తున్న బంతిని పక్కకి డైవ్ చేస్తూ ఒంటిచేత్తో స్టీవ్‌స్మిత్ క్యాచ్‌గా అందుకున్నాడు. దాంతో కేఎల్ రాహుల్‌కి సెంచరీ చేజారింది. కానీ.. స్టీవ్‌స్మిత్ తప్పిదం ఖరీదు.. 51 పరుగులు. ఒకవేళ కేఎల్ రాహుల్ 33 పరుగుల వద్ద ఔట్ అయిపోయి ఉండి ఉంటే.. భారత్ కచ్చితంగా ఫాలోఆన్ ఆడాల్సి వచ్చేది.

## నేపాల్ ప్రీమియర్ లీగ్‌లో ఫన్నీ సన్నివేశం

నేపాల్ ప్రీమియర్ లీగ్ (ఎన్పీఎల్)లో ఒక ఫన్నీ సన్నివేశం చోటు చేసుకుంది. కర్నాలీ యాక్స్, ఫార్ వెస్ట్ రాయల్స్ జట్ల మ్యాచ్ జరగగా.. కర్నాలీ జట్టుకు చెందిన ఓ బ్యాటర్ కామెడీగా స్టంపౌట్ అయ్యాడు. ఈ ఔట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి స్పిన్నర్ వేసిన ఆ బంతిని మెయిన్ అంపైర్ వైడ్‌గా ఇచ్చాడు. ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో కీపర్ విఫలమయ్యాడు. దాంతో బంతి ఎక్కడ ఉందో కనీసం చూసుకోకుండా పరుగు కోసం ప్రయత్నించిన బ్యాటర్.. స్టంపౌట్ అయ్యాడు. దాంతో ఒకే బంతికి.. ఒకే సారి మెయిన్ అంపైర్ వైడ్ ఇవ్వగా.. స్క్వేర్ లెగ్ అంపైర్ ఔట్ ఇచ్చారు. ఫార్ వెస్ట్ జట్టు బౌలర్ హిమ్మత్ సింగ్ తన ఓవర్‌లోని ఆఖరి బంతిని లెగ్ సైడ్ వైడ్ రూపంలో విసిరాడు. దాంతో ఆ బంతిని హిట్ చేయడానికి ప్రయత్నించినా బ్యాటర్ బిపిన్ శర్మ విఫలమయ్యాడు. వికెట్ల వెనుక ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో వికెట్ కీపర్ కూడా తొలుత ఫెయిలయ్యాడు. అయితే.. బంతి కీపర్ ప్యాడ్స్ మధ్యలో ఇరుక్కుంది. కానీ.. బ్యాటర్ బిపిన్ శర్మకు బంతి ఎక్కడుందో తెలుసుకోలేకపోయాడు. బంతి వికెట్ కీపర్‌ను దాటి వెనక్కి వెళ్లిపోయింది అనుకుని.. పరుగు కోసం క్రీజు వెలుపలికి వచ్చాడు. అయితే.. కాళ్ల మధ్య ఇరుక్కుని ఉన్న బంతిని తీసుకున్న వికెట్ కీపర్ క్షణాల్లో బెయిల్స్ ఎగరగొట్టేశాడు. దాంతో ఆశ్చర్యపోయిన బిపిన్ శర్మ నిరాశగా పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.